www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 114 | హైదరాబాద్ | శనివారం | 12-07-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## స్థానిక ఎన్నికలకు ఇప్పటికే ఆలస్యమైంది.. ఎవరూ అడ్డుపడొద్దు

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు.

''రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటి




కే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు'' అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.



2

## నా చివరి శ్వాస వరకు ఇలాగే!

**రాజీనామా ఆమోదం తర్వాత రాజాసింగ్ ట్వీట్**

- చివరి శ్వాస వరకు సమాజం కోసం, హిందువుల హక్కుల కోసం గొంతు వినిపిస్తానన్న రాజాసింగ్
- జాతీయవాదం, సనాతన ధర్మ రక్షణ, హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటానని స్పష్టీకరణ
- తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తేవాలని లక్షలాది మంది కార్యకర్తలు కష్టపడుతున్నారన్న రాజాసింగ్

# పంచాయతీల స్థలాలు ప్రైవేట్‌పరం?

- కార్బన్ హక్కుల పేరిట ఐఓఆర్ఏ అనే సంస్థకు 30 ఏళ్లపాటు ధారాదత్తం!
- హరిత సౌభాగ్యం ప్రాజెక్టులో పాల్గొనడానికి సర్కారు అనుమతి
- హరిత వనాల అభివృద్ధికి 12 వేల పంచాయతీలు తీర్మానం చేసి పంపాలని ఆదేశం?
- గ్రామ పంచాయతీల లెటర్ హెడ్‌లపై గ్రామ సభలు పెట్టి ఎన్వోసీలు ఇవ్వాలని నిర్దేశం
- ప్రస్తుతం పాలక మండళ్లు లేనందున అధికారులతోనే ఈ తతంగం పూర్తికానిచ్చే అవకాశం
- ఈ నిర్ణయంతో పంచాయతీలు భూములపై హక్కులు కోల్పోతాయని ఆందోళన
- భవిష్యత్తులో స్థలం కావాలంటే పంచాయతీలకు లభించని పరిస్థితి నెలకొంటుందన్న అభిప్రాయం




**హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):**

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ఓవైపు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పంచాయతీల్లోని భూములను 30 ఏళ్లపాటు ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడానికి సిద్ధమైంది. ఈ మేరకు హరిత సౌభాగ్యం (తెలంగాణ) ప్రాజెక్టులో పాల్గొనడానికి ఐఓఆర్ఏ ఎకొలాజికల్ సొల్యూషన్స్ ప్రైవేట్

...మిగతా 2లో

# బనకచర్లకు జీఆర్ఎంబీ బ్రేకులు!

- బనకచర్లతో పోలవరం స్వరూపం మారుతుంది
- పోలవరానికి మళ్లీ టీఏసీ అనుమతి తీసుకోవాలి
- గోదావరి బేసిన్‌లోని రాష్ట్రాల అనుమతి మళ్లీ కోరాలి
- కేంద్ర జల సంఘానికి గోదావరి బోర్డు లేఖ



2

## పీసీ ఘోష్ కమిషన్‌ను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!



3




# మైనార్టీ గురుకులంలో 'ప్రైవేట్' పెత్తనం..

## విజిలెన్స్ పేరిట రిటైర్డ్ ఉద్యోగులకు కొలువులు

- ఫార్మసిస్ట్‌కు అకడమిక్ బాధ్యతలు
- హాస్టల్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గా విశ్రాంత తహసీల్దార్ బాధ్యతలు
- నిబంధనలు, ప్రభుత్వ ఆదేశాలకు పాతర
- గతంలోనే అనేక అవినీతి ఆరోపణలు
- సంస్థపై నెలకు 15 లక్షలకుపైగా భారం
- విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సీఎంకు ఫిర్యాదు
- అయినా పట్టించుకోని ప్రభుత్వం

3

# కవిత కౌన్ కిస్కా హై..?

**మా పనికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటి**


- రిజర్వేషన్ల క్రెడిట్ బీఆర్ఎస్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించిన టీపీసీసీ చీఫ్
- కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్య
- కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని నిలదీత



2

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్.. రైల్ రోకో వాయిదా

- ఆర్డినెన్స్ తీసుకు వస్తామని చెప్పినందున రైల్ రోకోను వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి
- ఆర్డినెన్స్ తేవాలనుకుంటే 18 నెలలు ఎందుకు ఆగారని ప్రభుత్వానికి నిలదీత
- వారం రోజుల పాటు ప్రభుత్వం కార్యాచరణను గమనిస్తామన్న కవిత



2

## టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి

- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్
- టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్న
- వారిని ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్



2

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

- తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- 94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



2

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!



- తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- 94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య

**హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.

ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

# బనకచర్లకు జీఆర్ఎంబీ బ్రేకులు!

- బనకచర్లతో పోలవరం స్వరూపం మారుతుంది
- పోలవరానికి మళ్లీ టీఏసీ అనుమతి తీసుకోవాలి
- గోదావరి బేసిన్‌లోని రాష్ట్రాల అనుమతి మళ్లీ కోరాలి
- కేంద్ర జల సంఘానికి గోదావరి బోర్డు లేఖ

**హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):**

కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిందన్న చందంగా తయారైంది ఏపీలో బనకచర్ల, పోలవరం ప్రాజెక్టుల పరిస్థితి. ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును చేపడితే.. అంతకుముందే నిర్మాణమవుతున్న పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ) అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) తేల్చిచెప్పింది.

బనకచర్ల ప్రాజెక్టుతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యాలన్నీ మారిపోతాయని తెలిపింది. అలా జరిగిన పక్షంలో గోదావరి బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల అనుమతి తప్పనిసరి అని స్పష్టంచేసింది. ఈ మేరకు జీఆర్ఎంబీ కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ)కి తాజాగా లేఖ రాసింది. ఏపీ ప్రభుత్వం పోలవరంబనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన పీఎఫ్ఆర్ (ప్రీ ఫిజిబిలిటీ రిపోర్టు)ను కేంద్ర జల్‌శక్తిశాఖకు సమర్పించిన విషయం విదితమే.

ఈ నేపథ్యంలో ఆ ప్రాజెక్టుపై అభిప్రాయాలను తెలపాలని కేంద్రం సీడబ్ల్యూసీ, ఎన్‌డబ్ల్యూడీఏతోపాటు, కృష్ణా, గోదావరి రివర్‌బోర్డులకు, అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఈ క్రమంలో బనకచర్లలింక్ ప్రాజెక్టుపై జీఆర్ఎంబీ తాజాగా తన పరిశీలనలను సీడబ్ల్యూసీకి పంపింది. పరోక్షంగా బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులివ్వకూడదనే సూచించింది. బనకచర్ల లింక్ ప్రాజెక్టును పోలవరం నుంచి చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ లింక్ ప్రాజెక్టు కోసం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ స్వరూపాలు పూర్తిగా మారిపోతున్నాయని వెల్లడించింది.

**టీఏసీ అనుమతులకు విరుద్ధం**

టీఏసీ ఇచ్చిన అనుమతుల ప్రకారం పోలవరం డ్యామ్ ఎండీడీఎల్ 141 ఫీట్లు కాగా, లైవ్ స్టోరేజీ సామర్థ్యం 75 టీఎంసీలు, కుడి కాలువ సామర్థ్యం 12వేల క్యూసెక్కులు. ఇప్పుడు ఆ అనుమతులకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులు చేపడుతున్నదని, బేసిన్‌లోని రాష్ట్రాలు అనేకసార్లు కేంద్రానికి ఫిర్యాదు కూడా చేశాయని జీఆర్ఎంబీ గుర్తుచేసింది. ఏపీ ప్రభుత్వం తాజాగా గోదావరి బనకచర్ల లింక్ చేపడితే పోలవరం కుడి కాలువకు సమాంతరంగా 1400 క్యూసెక్కుల తాడిపూడి కాలువను 80 కి.మీ పొడవు నుంచి ప్రకాశం బరాజ్ వరకు అంటే 105 కిలోమీటర్లకు పొడగించడంతోపాటు, కాలువ ప్రవాహ సామర్థ్యాన్ని 10వేల క్యూసెక్కులకు విస్తరించాల్సి ఉంటుందని తెలిపింది. పోలవరం కుడికాలువ ప్రవాహ సామర్థ్యాన్ని కూడా 28 వేల క్యూసెక్కులతో చేపట్టాల్సి ఉంటుందని వివరించింది. మొత్తంగా గోదావరి నుంచి రోజుకు నికరంగా 38 వేల క్యూసెక్కులు అంటే దాదాపు 3.5 టీఎంసీల జలాలను తరలించేందుకు వీలుగా పనులను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇది టీఏసీ అనుమతులకు విరుద్ధమని జీఆర్ఎంబీ వెల్లడించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం తీసుకున్న అనుమతులకు, ప్రస్తుతం ప్రతిపాదించిన పనులకు ఏమాత్రం పొంతన ఉండబోదని స్పష్టంచేసింది. ప్రాజెక్టు నిర్మాణం కోసం తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా డిజైన్లను మార్చాల్సి ఉంటుదని, కాలువ సామర్థ్యం కూడా పూర్తిగా మార్చాల్సి ఉంటుందని తెలిపింది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలంటే మరోసారి టీఏసీ అనుమతులను తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. అందుకు గోదావరి బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల సమ్మతి తప్పనిసరి అని, ఆయా రాష్ట్రాలతో చర్చించాల్సి ఉంటుందని జీఆర్ఎంబీ తన నివేదికలో స్పష్టం చేసింది.

**నీటి వాటాల మాటేంటి..**

కృష్ణా డెల్టాకు పోలవరం నుంచి ఏపీ 80 టీఎంసీల నీటిని తరలిస్తున్నదని, ఈ నీటిలో తెలంగాణకు 44 టీఎంసీలు, మహారాష్ట్ర 14 టీఎంసీలు, కర్ణాటకకు 21 టీఎంసీల చొప్పున కేటాయించారని గోదావరి బోర్డు గుర్తుచేసింది. ప్రస్తుతం పోలవరం నుంచి బనకచర్లకు 200 టీఎంసీలను తరలిస్తే గతంలో అనుసరించిన ప్రొరేటా ప్రకారమే ఆ మూడు రాష్ట్రాలకూ వాటాల పంచాల్సి ఉంటుందని, కానీ పీఎఫ్ఆర్ రిపోర్టులో ఏపీ దానిపై ఎక్కడా స్పష్టతనివ్వలేదని వెల్లడించింది. పోలవరం నుంచి 2 టీఎంసీలను తరలిస్తే.. గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం ఆపరేషన్ షెడ్యూల్‌ను మార్చాల్సి ఉంటుందని, దానికి అన్ని రాష్ట్రాలతో చర్చించి అనుమతి తీసుకోవడం తప్పనిసరని బోర్డు తేల్చి చెప్పింది.

**తాజా అధ్యయనం అవసరం**

గోదావరిలో వరద జలాలు ఎన్ని, మిగులు జలాలు ఎన్ని అన్నది కూడా తేల్చాల్సి ఉంటుందని, వరద జలాల గుర్తింపు, తరలింపుపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని కూడా జీఆర్ఎంబీ సూచించింది. ఆయా అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాక ముందుకు పోవాల్సి ఉంటుందని బోర్డు తెలిపినట్టు సమాచారం. లేదంటే రాష్ట్రాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యే అవకాశముంటుందని కూడా బోర్డు ఆ లేఖలో సూచించినట్లు తెలిసింది.



# పంచాయతీల స్థలాలు ప్రైవేట్‌పరం?

మొదటిపేజీ తరువాయి

లిమిటెడ్‌కు అనుమతి ఇవ్వనుంది.

అందులో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలు వెంటనే తీర్మానాలు చేసి పంపించాలని ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. పంచాయతీల పరిధిలోని స్థలాల్లో హరిత వనాలను అభివృద్ధి చేయడానికి 30 ఏళ్ల వరకు సదరు సంస్థకు గ్రామ సభ పూర్తి అంగీకారంతో అప్పగిస్తున్నట్లు నిరభ్యంతర పత్రాన్ని సమర్పించడానికి సర్కారు కార్యాచరణ సిద్ధం చేసింది.

అయితే 30 ఏళ్లపాటు కార్బన్ హక్కులను ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడం వల్ల ఆ భూములను మరే ఇతర కార్యక్రమాలకు వినియోగించుకోవడానికి పంచాయతీలకు అధికారం లేకుండా పోతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం గ్రామ పంచాయతీల పాలక మండళ్లు అధికారంలో లేని సమయంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పంచాయతీలు తమ భూములపై హక్కులు కోల్పోవడమే అవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం పంచాయతీల్లో పాలక మండళ్లు లేని కారణంగా అధికారులే ఈ తతంగం పూర్తికానిచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**అవగాహన లేకుండా తీర్మానాలెలా?**

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎలాంటి న్యాయ వివాదాలు లేని భూములనే ప్రైవేటు సంస్థకు అప్పగిస్తున్నట్లు పంచాయతీలు తీర్మానంలో పేర్కొనాల్సి రానుంది. కార్బన్ హక్కుల ద్వారా వచ్చే ఆదాయంలో కమ్యూనిటీ అవసరాలకు సంస్థ వినియోగించాలని పేర్కొంటున్నా గ్రామ పంచాయతీలకు దీనిపై ఎలాంటి అవగాహన లేకుండా తీర్మానాలు చేసి ఇవ్వడం వల్ల పంచాయతీలకు రాబోయే 30 ఏళ్లలో ఏవైనా అవసరం కోసం భూమి కావాలంటే లభించని పరిస్థితులు నెలకొంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కార్బన్ క్రెడిట్‌స్‌తో వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయతీలకు ఎంత చెల్లించాలి? ఎప్పుడు ఎంత వస్తుందో తెలియని పరిస్థితి ఎదురవనుంది.




**అనుమానాలెన్నో..**

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 వేలకుపైగా ఉన్న గ్రామ పంచాయతీల స్థలాలను ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టాలన్న నిర్ణయంలో ఆంతర్యం ఏమిటన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీల స్థలాల్లో ఎలాంటి మొక్కలు నాటుతారు? అవి స్థానిక పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయా? ఒకే రకమైన మొక్కలు నాటడం ద్వారా జీవవైవిధ్యానికి ప్రమాదం కలిగే అవకాశాలు కూడా ఉంటాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఒప్పంద పత్రాలు రూపొందించింది ప్రైవేటు సంస్థే..**

ఈ సంస్థకు పంచాయతీ స్థలాలపై పూర్తి అజమాయిషిని కట్టబెట్టడానికి వీలుగా సదరు సంస్థనే ఈ ఒప్పంద పత్రాలను పకడ్బందీగా రూపొందించడం గమనార్హం. ఈ తీర్మానాలకు సంబంధించి గ్రామ సభ మినిట్స్, సభకు హాజరైన సభ్యుల వివరాలు, ఫొటో/వీడియో డాక్యుమెంటేషన్ చేయడం, తీర్మానంపై సర్పంచ్, గ్రామ కార్యదర్శి, సాక్షుల సంతకాలు, వార్డు సభ్యులు, సమావేశంలో పాల్గొన్న వారి సంతకాలు, ఎన్ఓసీపై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతకం, పంచాయతీకి ఎక్కడెక్కడ స్థలాలు ఉన్నాయి? తదితర వివరాలతో సర్వే నంబర్లు తీసుకోవాలని పత్రాల్లో పేర్కొన్నారు.

అలాగే అంగీకార పత్రంలో రాష్ట్ర ఆదేశాల మేరకు కార్బన్ ఆదాయం, ప్రయోజనాల భాగస్వామ్య విధానం నుంచి ప్రయోజనం పొందే కమ్యూనిటీ హక్కు, ప్రాజెక్టులో పాల్గొనడానికి ఎలాంటి బలవంతం లేకుండా స్వచ్ఛందంగా పాల్గొంటున్నామని పేర్కొనాల్సి రానుంది. గ్రామ సభలో చర్చించడానికి తగినంత సమయం ఇచ్చారని, తాము ముందస్తు ఉచిత సమ్మతిని స్వచ్ఛందంగా ఇస్తున్నట్లు గ్రామ సభలో పాల్గొన్న వారు ఇచ్చేలా ఒప్పందాన్ని రూపొందించడం గమనార్హం.

## నా చివరి శ్వాస వరకు ఇలాగే!
## రాజీనామా ఆమోదం తర్వాత రాజాసింగ్ ట్వీట్

- చివరి శ్వాస వరకు సమాజం కోసం, హిందువుల హక్కుల కోసం గొంతు వినిపిస్తానన్న రాజాసింగ్
- జాతీయవాదం, సనాతన ధర్మ రక్షణ, హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటానని స్పష్టీకరణ
- తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తేవాలని లక్షలాది మంది కార్యకర్తలు కష్టపడుతున్నారన్న రాజాసింగ్



**హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):**

బీజేపీ అధిష్ఠానం తన రాజీనామాను ఆమోదించిన అనంతరం గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. పదవుల కోసం తాను ఈ నిర్ణయం తీసుకోలేదని, తుది శ్వాస వరకు సమాజ సేవలో నిమగ్నమవుతానని, హిందూ సమాజం హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని ఆయన ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

సుమారు 11 సంవత్సరాల క్రితం తాను బీజేపీలో చేరిన విషయాన్ని రాజాసింగ్ గుర్తు చేసుకున్నారు. ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో పాటు హిందువుల హక్కుల పరిరక్షణ కోసం తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఆ తరువాత బీజేపీ తనపై నమ్మకంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యే టిక్కెట్టును ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన బీజేపీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

తన రాజీనామాను బీజేపీ అధిష్ఠానం ఆమోదించిందని ఆయన తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో లక్షలాది మంది బీజేపీ కార్యకర్తలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. తాను పదవి కోసం, అధికారం కోసం లేదా వ్యక్తిగత కారణాల కోసం రాజీనామా చేయలేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. హిందుత్వ సేవ కోసమే తాను జన్మించానని, తుది శ్వాస వరకు హిందుత్వం కోసం పాటుపడతానని ఆయన పేర్కొన్నారు. హిందుత్వం, జాతీయవాదం, సనాతన ధర్మ పరిరక్షణకు తాను ఎల్లప్పుడు చిత్తశుద్ధితో పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్..
# రైల్ రోకో వాయిదా

- ఆర్డినెన్స్ తీసుకు వస్తామని చెప్పినందున రైల్ రోకోను వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి
- ఆర్డినెన్స్ తేవాలనుకుంటే 18 నెలలు ఎందుకు ఆగారని ప్రభుత్వానికి నిలదీత
- వారం రోజుల పాటు ప్రభుత్వం కార్యాచరణను గమనిస్తామన్న కవిత



**హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):**

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం సంతోషకరమని, అయితే తమకు కొన్ని అనుమానాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆర్డినెన్స్ తీసుకురావడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అందుకే ఈ నెల 17న తలపెట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఆర్డినెన్స్ జారీ చేసిన వెంటనే రిజర్వేషన్లను అమలు చేయగలిగితే కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు ఎందుకు వేచి చూసిందని కవిత ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని తాము భావిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తోందని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయని కవిత అన్నారు. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం స్పష్టతనివ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, కాబట్టి తలుచుకుంటే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వవచ్చని అన్నారు. కానీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తప్పులన్నీ కాంగ్రెస్ పైకి నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆమె అన్నారు.

బీసీ బిల్లును షెడ్యూల్ 9లో పెట్టాలని, దీని కోసం బీసీ బిడ్డ, కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని కవిత విజ్ఞప్తి చేశారు. ఆర్డినెన్స్ తీసుకువస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున, ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనించి, అందుకు అనుగుణంగా తాము నిర్ణయం తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

# టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి

- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్
- టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్న
- వారిని ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్

**హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):**

టీటీడీలో అన్యమతాలకు చెందిన ఉద్యోగులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ ఆనవాయతీని ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. అన్యమతస్తులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

కరీంనగర్ లో ఇప్పటికే భూమిపూజ చేసిన స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. సనాతనధర్మ పరిరక్షణ కోసం అందరూ కలసికట్టుగా ఉండాలని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోలేని పురాతన ఆలయాలను గుర్తించి, టీటీడీ నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నానని అన్నారు. కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట రామాలయం ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.

ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందునే ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోందని సంజయ్ అన్నారు. స్వామిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదని అన్నారు. బొట్టు పెట్టుకుని వెళితే మసీదులు, చర్చిల్లో ఉద్యోగాలు ఇస్తారా అని ప్రశ్నించారు.



# కవిత కౌన్ కిస్కా హై..?
## మా పనికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటి

- రిజర్వేషన్ల క్రెడిట్ బీఆర్ఎస్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించిన టీపీసీసీ చీఫ్
- కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్య
- కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని నిలదీత



**హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆ ఘనతను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీసుకోవడం ఏమిటని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు.

ఈ నిర్ణయం వెనుక ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆశయం ఉందని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని అన్నారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు.

బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ పార్టీకి, కవితకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. తాము చేసిన పనికి ఆమె క్రెడిట్ తీసుకోవడం ఏమిటని నిలదీశారు. కవితను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ పదేళ్లు ఏం చేశారో చెప్పకుండా ఆమె బీసీ పాట పాడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ గాంధీ అజెండా, రేవంత్ రెడ్డి నిబద్ధత అని ఆయన స్పష్టం చేశారు.

## వలిగొండ బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

**వలిగొండ,జులై 11(సిద్ధిపేట పవర్):**యాదాద్రి భువనగిరి జిల్లా మండల వలిగొండ ఎంపీడీవో గా జలంధర్ రెడ్డి శుక్రవారం రోజున నూతన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది జితేందర్ రెడ్డి కి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ వలిగొండ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పనిచేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# పీసీ ఘోష్ కమిషన్‌ను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!

**హైదరాబాద్ జూలై 12(సిద్దిపేట పవర్):**

కాళేశ్వరం మీద ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం మాకు ఉంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పీసీ ఘోష్ కమిషన్‌కు అదనపు సమాచారం అందించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

కమిషన్‌ను కలిసి అదనపు సమాచారం అందించాం. కమిషన్ నిన్న సమయం ఇచ్చారు. నిన్న కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాలేకపోతున్నాను అని కమిషన్‌ను రిక్వెస్ట్ చేయగా అంగీకరించారు. వారిచ్చిన సమయం ప్రకారం, ఈరోజు కమిషన్‌ను కలిసి మా వద్ద ఉన్న అదనపు సమాచారం అందించాం. మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను దృష్టిలో పెట్టుకొని మా వద్ద ఉన్నంత మేరకు కమిషన్‌కు స్పష్టమైన సమాచారం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు.

మేం ఇప్పుడు ప్రభుత్వంలో లేము. డాక్యుమెంట్స్ అన్ని ప్రభుత్వం వద్ద ఉంటాయి. సమాచారం కోసం చీఫ్ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ, ఇరిగేషన్ సెక్రెట్రరీ గారికి లేఖ రాశాను. ఆ రోజుల్లో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలు, క్యాబినెట్ నోట్ వంటి సమాచారం కావాలని లేఖల రూపంలో అడిగాను. కాని వారి నుంచి స్పందన రావడం లేదు. మా వద్ద అందుబాటులో ఉన్న సమాచారం క్రోడీకరించి నోట్ రూపంలో ఇవ్వడం జరిగింది. మా సమాచారం అధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి ఆరు సార్లు క్యాబినెట్ నిర్ణయాలు జరిగాయి. ఆరు సార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమిషన్‌కు అందించాం. అంతే కాదు మూడు సార్లు శాసన సభ ఆమోదం కూడా పొందింది. ఎప్పుడెప్పుడు జరిగాయి, జరిగిన చర్చ, ఇతర అంశాలను కమిషన్‌కు అందించాం. లెజిస్లేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమం అయినటువంటిది. ఆరు సార్లు క్యాబినెట్ అప్రూవల్ వివరాలను, మూడు సార్లు అసెంబ్లీ ఆమోదం, చర్చ వివరాలను కమిషన్‌కు డాక్యుమెంట్లతో సహా అందించామని హరీశ్‌రావు తెలిపారు.

**కమిషన్ ఆన్ గోయింగ్ కనుక ఆ వివరాలు బయట పెట్టలేను. సందర్భం వచ్చినప్పుడు పూర్తిగా ఆ వివరాలు బయట పెడతాం.**

ఇంతకు మించిన వివరాలు ఉన్నాయి, కానీ ప్రభుత్వం మాకు అడిగినా ఇవ్వడం లేదు. కమిషన్‌కు అందించిన సమాచారం మాకు ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం ఇవ్వడం లేదు. పారదర్శకంగా ఉండాలనుకుంటే మాకు ఆ వివరాలు ఎందుకు ఇవ్వడం లేదు. కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలను ఈ ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం మాకు ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పల్లా జన్మదినం సందర్భంగా పాట ఆవిష్కరణ

**చేర్యాల కౌన్సిలర్ మంగోల్ చంటి ఆధ్వర్యంలో కంపోజింగ్**

**చేర్యాల, జూలై 11 (సిద్దిపేట పవర్)** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా చేర్యాల తాజా మాజీ కౌన్సిలర్ మంగోల్ చంటి ఆధ్వర్యంలో స్వరపరచిన పాటను ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా ఆవిష్కరించారు..ఈ సందర్భంగా మంగోల్ చంటి పాటను ఎమ్మెల్యే కి వినిపించారు, పాట బాగా ఉంది అని ఎమ్మెల్యే కితాబు ఇచ్చారు.. కార్యక్రమంలో సందీప్ రెడ్డి, BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, యూత్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర సాగర్, సోషల్ మీడియా అధ్యక్షులు బంగారిగల్ల కిరణ్, సోషల్ మీడియా వారియర్ గోనెపల్లి మహేష్‌లు పాల్గొన్నారు



# జగదేవపూర్ నూతన ఎస్సై కి రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**సిద్ది పేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జే కృష్ణారెడ్డికి రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల రజక సంఘం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రజక సంఘం నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం కోశాధికారి మెతుకు నర్సింలు జగదేవపూర్ మండల రజక సంఘం నాయకులు రాచకొండ సీతారాములు వడ్లకొండ శ్రీనివాస్ అక్కరాజు రాజయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో జూలై 11**

ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం మానవ అక్రమ రవాణా, మహిళల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని విద్యాలయాలకు పంపుతున్నారని ఆ విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. చదువులు ఇష్టంతో సాగిస్తే అనుకున్న స్థానానికి చేరుకునేందుకు సులువు అవుతుందని ఈ విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. చదువుకునే వయసులో సోషల్ మీడియాలో మత్తులో పడి విద్యార్థులు తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని, మాయమాటలను నమ్మి ప్రేమ అనే పేరుతో మోసపోవద్దని ఎస్ఐ సూచించారు. ఎవరైనా వేధించిన, ఇబ్బందుల గురి చేసిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. గంజాయి తదితర మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటికి బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఎస్సై లక్ష్మారెడ్డి అన్నారు.




# మైనార్టీ గురుకులంలో ‘ప్రైవేట్’ పెత్తనం..

## విజిలెన్స్ పేరిట రిటైర్డ్ ఉద్యోగులకు కొలువులు

- విజిలెన్స్ పేరిట రిటైర్డ్ ఉద్యోగులకు కొలువులు
- విజిలెన్స్ పేరిట రిటైర్డ్ ద్యోగులకు కొలువులు
- ఫార్మసిస్ట్‌కు అకడమిక్ బాధ్యతలు
- హాస్టల్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గా
- విశ్రాంత తహసీల్దార్ బాధ్యతలు
- నిబంధనలు, ప్రభుత్వ ఆదేశాలకు పాతర
- గతంలోనే అనేక అవినీతి ఆరోపణలు
- సంస్థపై నెలకు 15 లక్షలకుపైగా భారం
- విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సీఎంకు ఫిర్యాదు
- అయినా పట్టించుకోని ప్రభుత్వం

**హైదరాబాద్ జూలై 12(సిద్దిపేట పవర్):**


ఏ సొసైటీలోనూ లేనివిధంగా మైనార్టీ గురుకులంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం కొనసాగుతున్నది. అవుట్ సోర్సింగ్‌లో నియమితులైన విశ్రాంత ఉద్యోగులే అకడమిక్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ పెత్తనం చెలాయిస్తున్నారని సొసైటీ ఉద్యోగులు నిప్పు లు చెరుగుతున్నారు. మిగతా సొసైటీల్లో సెక్రటరీతోపాటు, డిప్యూటీ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు ఉన్నారు. అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ తదితర బాధ్యతలను వారే నిర్వర్తిస్తున్నారు. కానీ, మైనార్టీ సొసైటీ పాలన అందుకు భిన్నంగా కొనసాగుతున్నది. ఇక్కడ సెక్రటరీ తప్ప ఇతర పోస్టుల్లో ఇప్పటివరకు ఎవరూ లేకుండా పోయారు.

మైనార్టీ గురుకుల సొసైటీ అకడమిక్ ఇంచార్జిగా రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్‌ను, జూనియర్ కాలేజీల ఇంచార్జిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్‌ను, హాస్టల్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గా విశ్రాంత తహసీల్దార్‌ను, అకడమిక్ సెక్షన్ ఇంచార్జిగా రిటైర్డ్ ఫార్మసిస్ట్‌ను నియమించారు. అకడమిక్స్‌తో సం బంధం లేనివారినే ప్రధాన కార్యాలయంలో నియమించారు. సాధారణంగా అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో ఏదైనా సంస్థలో నియామక ప్రక్రియ చేపట్టిన సందర్భంలో ఆర్థికశాఖ అనుమతులతోపాటు, నోటిఫికేషన్ జారీచేస్తారు. కానీ మైనార్టీ సొసైటీ అవేవీ లేకుండా నేరుగా విశ్రాంత ఉద్యోగులను ఆయా పోస్టుల్లో నియమించింది. గతంలోనూ ఇలాగే విశ్రాంత ఉద్యోగులను పలు పోస్టుల్లో నియమించారు. ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో గత మార్చిలోనే వారి సర్వీసును రద్దుచేశారు. తాజాగా సదరు అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**ప్రధాన పోస్టుల్లో వారిదే హవా**

ప్రధాన కార్యాలయంలో, ప్రధాన పోస్టుల్లో పాగావేసిన ప్రైవేట్ వ్యక్తులు సొసైటీ ప్రిన్సిపాళ్లు, ఉద్యోగ, ఉపాధాయులతో సంబంధం లేకుండా, వారిని సంప్రదించకుండా ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కోర్సులను ప్రవేశపెట్టడం, అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకం, డైట్ తదితర టెండర్లను ఖరారు చేయడం వంటి కీలక అంశాల్లో చక్రం తిప్పుతున్నారు. కమీషన్ల దందాకు తెర లేపుతూ సొసైటీని పూర్తిగా స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని సొసైటీ ఉద్యోగులు నిప్పులు చెరుగుతున్నారు. మరీ ముఖ్యంగా జూనియ ర్ కాలేజీ ఇంచార్జిగా నియామకమైన విశ్రాంత ప్రిన్సిపాల్ అనేక అక్రమాలకు తెర లేపారని తెలిసింది. ఒకవైపు సొంతంగా వొకేషనల్ కాలేజీని నిర్వహిస్తున్న సదరు విశ్రాంత ఉద్యోగి సొసైటీ వొకేషనల్ కాలేజీలపై పెత్తనం చెలాయిస్తున్నారు.

ప్రిన్సిపాళ్లను సంప్రదించకుండా ఇటీవల నేరుగా వొకేషనల్ కాలేజీలను ప్రవేశపెట్టారు. త్రిసభ్య కమిటీతో సంబంధం లేకుండానే కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమిస్తున్నారు. టెండర్లు, స్టేషనరీ తదితర కొనుగోళ్లలో కమీషన్లు వసూలు చేస్తున్నారని సొసైటీ ఉద్యోగులే ఆరోపిస్తున్నారు. ఆయనే కాదు ప్రధాన కార్యాలయంలో పాగా వేసిన ప్రైవేట్ వ్యక్తులే మొత్తంగా పెత్తనం చేస్తున్నారని సొసైటీ సిబ్బంది వాపోతున్నారు. సొసైటీలో అడ్మిషన్లు సజావుగా కొనసాగకపోవడానికి, వేతనాలు సకాలంలో విడుదల కాకపోవడానికి సదరు ప్రైవేట్ వ్యక్తులే కారణమని ఉద్యో గ, ఉపాధ్యాయ వర్గాలు ఆరోపిస్తున్నాయి.




**విజిలెన్స్ మాటున అక్రమాలు**

సాధారణంగా ప్రభుత్వంలో శాఖల పరంగా విజిలెన్స్ విభాగాలు ఉండటం పరిపాటి. కానీ మైనార్టీ సొసైటీ మాత్రం ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ విభాగం మొత్తాన్ని కూడా ప్రైవేట్ వ్యక్తులతోనే ఏర్పాటు చేయడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా ఇలా 25 నుంచి 30 మందిని నియమించింది. ఒక్కొక్కరికి రూ.40 వేల జీతంతో పాటు వాహన సౌకర్యం కల్పించింది.

ఇందుకోసం నెలకు రూ.15 లక్షల వెచ్చిస్తున్నది. జిల్లా పరిధిలోని గురుకులాలను పర్యవేక్షించడం, ప్రిన్సిపాళ్లపై నిఘా పెట్టడమే ఈ విభాగం పని. వాస్తవంగా జిల్లాస్థాయిలో కలెక్టర్, అదనపు కలెక్టర్‌తోపాటు, ప్రతీ గురుకుల సొసైటీకి సంబంధించి ఒక ప్రత్యేక అధికారి ఆ జిల్లాలోని గురుకులాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కానీ మైనార్టీ సొసైటీ మాత్రం గురుకుల ప్రిన్సిపాళ్లపై నిఘా పెట్టేందుకే ఒక విజిలెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ విభాగం అధికారులు ప్రిన్సిపాళ్లను బెదిరించడం, అవినీతికి పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి.

కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఓ మైనార్టీ సొసైటీ విజిలెన్స్ అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో గతంలో దీనిని రద్దుచేశారు. అయితే, తాజాగా మళ్లీ విజిలెన్స్ వ్యవస్థను మైనార్టీ సొసైటీ పునరుద్ధరించి ప్రైవేటుకు పెత్తనం అప్పగించింది. అంతేకాదు, కనీస అర్హతలు లేకున్నా నచ్చిన వారిని అకడమిక్ కోఆర్డినేటర్లు, కన్సల్టెంట్లు, సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్లు (ఎస్‌ఆర్‌పీ) పేరిట సొసైటీ ప్రధాన కార్యాలయంలో డిప్యుటేషన్‌పై నియమించింది. తర్వాత ఆరోపణలు రావడంతో రద్దుచేశారు. మళ్లీ ఇప్పుడు అదే వివాదాస్పద వ్యవస్థను పునరుద్ధరించడం చర్చనీయాంశమైంది.

**సీఎం ఫిర్యాదు చేసినా ఫలితం నిల్**

విశ్రాంత ఉద్యోగులను సొసైటీ ఇష్టారీతిన నియమించి, ప్రభుత్వ ఖజానాకు గండిపెడుతున్నదని చెప్తూ సిద్దిపేటకు చెందిన ఒకరు రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు సైతం ఫిర్యాదు చేశారు. కానీ ఇప్ప టికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

# మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- గుట్టు చప్పుడు కాకుండా ఆస్పత్రికి తరలించిన ఉపాధ్యాయులు
- ప్రభుత్వ నిర్లక్ష్యం ..ఉపాధ్యాయుల బెదిరింపు లతో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆందోళన చెప్పిన బిఆర్ఎస్వి విద్యార్థి నేతలు
- కనీసం సమాధానం చెప్పడానికి బయటకు రాని పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో జూలై 11**



సిద్దిపేట కెసిఆర్ నగర్ లోని మహాత్మా జ్యోతి రావు పూలె గురుకుల పాఠశాల లో పదవ తరగతి రిషిత్ అనే విద్యార్థి పినాయల్ త్రాగి ఆత్మహత్య యత్నం చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు హుటాహుటిన విద్యార్థిని సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం తాడూర్ కు చెందిన విద్యార్థిగా గుర్తించారు. పదవ తరగతిలో మార్కులు తక్కువగా వస్తాయని ఉద్దేశంతోనే ఫినాయిల్ తాగినట్లు పాఠశాల ఉపాధ్యాయులు చెప్పినట్లు విద్యార్థి తల్లి తెలిపారు.

**బి ఆర్ ఎస్ వి విద్యార్థి సంఘాల ఆందోళన....**

ప్రభుత్వ నిర్లక్ష్యం.. ఉపాధ్యాయుల బెదిరింపుల తోనే విద్యార్థి ఆత్మ హత్య కు పాల్పడ్డాడని పాఠశాల ముందు బి ఆర్‌వి స్వి విద్యార్థి నేతలు ఆందోళన చేపట్టారు. కనీసం సమాధానం చెప్పడానికి రాకపోవడంపై విద్యార్థి సంఘం నేతలు కళాశాల ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ముందు ధర్నా చేపట్టడంతో టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధర్నాను విరమింప చేశారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని విద్యార్థి సంఘాల నేతలు మండిపడ్డారు. వి వాంట్ జస్టిస్.. అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని, అర కోర వసతులతో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారన్నారు. గతంలోనే ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి గురుకుల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.





# ఘనంగా బి ఆర్ ఎస్ యూత్ వింగ్ నాయకుడు ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు
- విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం,బూట్లు,బుక్ మెటీరియల్స్ అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్,బి ఆర్ ఎస్ పార్టీ,నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ సీ సంతోష్ అభిమానులు బారీ గజ్జమాల, ముత్యాల హారం వేసి కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ సీ సంతోష్ జన్మదినం సందర్భంగా మానవత్వం చాటుకున్నారు. ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ బూట్లు, బుక్ మెటీరియల్స్ అందజేశారు. కబడ్డీ క్రీడాకారిణి రాణి నేషనల్ కబడ్డీ పోటీల్లో సెలెక్ట్ అయిన సందర్భంగా ఆమెకు 5వేల రూపాయలు, ఆటో కార్మికుడు యూసుఫ్ కుటుంబానికి ఒక నెల నిత్యావసర సరుకులకు రూ. 5వేల రూపాయలు అలాగే ప్రజ్ఞాపూర్ అంగన్వాడి పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ఎన్ సీ సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముకులు, వివిధ సంఘాల నాయకులు అనంతరం ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ నా మీద అభిమానంతో ఇంత పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు సేవ చేయడంలో తృప్తి ఉంటుందని ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఏర్పాటు చేసి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం పాటుపడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని, అందరి ఆశీస్సులు మాపై ఉండాలని ఆకాంక్షించారు.




WWW.SIDDIPETPOWER.COM



# కొమురవెల్లి మల్లన్న ఆదాయం రూ.1,04,35,711

కొమురవెల్లి, జూలై 11 (సిద్దిపేట పవర్)

కొమురవెల్లి మల్లికార్జున స్వామి హుండీ ఆదాయాన్ని ఆలయ అధికారులు గురువారం లెక్కించారు. స్వామి వారికి 55 రోజుల్లో రూ.1,04,35,711 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ తెలిపారు. 120 గ్రాముల మిశ్రమ బంగారం, 6.100 కిలోల మిశ్రమ వెండి, 42 విదేశీ నోట్లు, మిశ్రమ బియ్యం 16 క్వింటాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పోలీస్ సిబ్బంది, SBI బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు పువ్వులు పండ్లతో అమ్మావారి అలంకరణ



నంగునూరు జులై 11 (సిద్దిపేట పవర్)

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామ శివారులోని శ్రీ చింతగుట్ట గరుడా ఆంజనేయస్వామి దేవస్థానం యందు అమ్మవార్లల అలంకరణలోభాగంగాపండ్లు కూరగాయలు పువ్వులు బెజగామా నర్మదా రవీంద్ర ప్రసాద్ సహకారంతోఅలంకరించడంజరిగింది ఈకార్యక్రమంలో చల్లారం స్పందన చల్లారం రమేష్ రెడ్డి పులింటి శివాని సంతోష్ చల్లారం ప్రమీల చల్లారం భాగ్య నరేందర్ రెడ్డి గుండెకృష్ణభక్తులు పాల్గొన్నారు



# ఫీల్ అసిస్టెంట్లకు జీతాలు రాక నానా ఇబ్బందులు పడుతున్న ఫీల్ అసిస్టెంట్లు

దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై11 ప్రతినిధి



దుబ్బాక. తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రాక తన కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి నెలకొన్నదని సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం రాజలింగం ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాకలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలి చాలని జీతాలతో తమ కుటుంబాలను అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకునే భారం పేరు పడుతుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీవితాలను ఇప్పించాలని ఆయన కోరారు. (గవర్నమెంట్) ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం వేతనాలు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందని తెలిపారు. గత నెల రోజుల్లో నలుగురు జాతీయ ఉపాధి హామీ అసిస్టెంట్లు ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీసం వెంటనే భీమ సౌకర్యం కల్పించలేదన్నారు. వీధి నిర్వహణ లో మరణించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ అసిస్టెంట్లకు రూ. 20 లక్షలు వెంటనే చెల్లించాలని వారు కోరారు. ఆర్థిక పరమైనటువంటి బాధలు భరిస్తూ ఇంటి లోపల అనేక మైనటువంటి సమస్యలతో సతమాతమవుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాన్ని నెలకుటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగ భద్రత వెంటనే కల్పించాలన్నారు. పెండింగ్ లో విషయాలను వెంటనే విడుదల చెయ్యాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దానసరి సీతక్కను కోరారు పని భారాన్ని భరిస్తూ పనిచేయడం జరుగుతుందన్నారు మాకు వెంటనే సకాలంలో జీతాలు నా కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

# చోరీకి గురైన సెల్ ఫోన్ల అప్పగింత

**కౌడిపల్లి సిద్దిపేట పవర్ ప్రతినిధి:** మండల కేంద్రమైన కౌడిపల్లి లో. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సెల్. ఫోన్ లు పోగొట్టుకున్న భాదితులకు సీ ఈ ఐ ఆర్ పోర్ట్రల్ ద్వారా 6 మందికి హరీష్ రెడ్డి,ఎల్లం,షాదుల్లా, ప్రవీణ్, రాఘవేందర్ రెడ్డి,ఆంజనేయులు లకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జన సమూహంలో ఉన్నప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరచితులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందివ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి చర్యలు

**ఇంటర్ అడ్మిషన్ల పెంపు అందరి బాధ్యత దుబ్బాక కళాశాలను సందర్శించిన బోర్డు పరిశీలకులు కిషన్**

దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై11 ప్రతినిధి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను పెంచి వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలకులు ఎం కిషన్ అన్నారు. శుక్రవారం నాడు దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, బోర్డు ఉమ్మడి మెదక్ జిల్లా పరిశీలకులు ఎం కిషన్, సిద్దిపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి కే రవీందర్ రెడ్డి విచ్చేశారు. కళాశాలలో తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో, లెక్చరర్ లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి బోర్డు పరిశీలకులు కిషన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పూర్వవైభవం తీసుకురావాలన్న సదుద్దేశ్యంతో ప్రస్తుతం ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ గా పనిచేస్తున్న కృష్ణ ఆదిత్య ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. ఆయన ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత సంవత్సరం అడ్మిషన్ల కన్నా అదనంగా 30% అడ్మిషన్లు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. అందులో భాగంగానే రాష్ట్రస్థాయి నుంచి అధికారులను క్షేత్రస్థాయి సందర్శనకు పంపించారన్నారు. ప్రభుత్వ కళాశాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన లెక్చరర్లు ఉన్నారని, ప్రతి కళాశాలలోనూ మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం అవసరమైన చోట అదనంగా సౌకర్యాలు కల్పించడం వంటి పనులకు 56 కోట్ల రూపాయలను కేటాయించారన్నారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లాకు కూడా రెండు కోట్ల కు పైగా నిధులు కేటాయించారన్నారు. ప్రతి కళాశాలలోనూ పరిశుభ్రత పాటించడానికి స్కావెంజర్ల నియామకం కోసం కూడా చర్యలు తీసుకుంటున్నారన్నారు. త్వరలోనే ఆ విధానం అమలులోకి వస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులే కళాశాలలకు బ్రాండ్ అంబాసిడర్లు అన్నారు. ప్రతి విద్యార్థి తాను చదువుకున్న కళాశాల అభివృద్ధి కోసం తోడ్పాటు అందించాలన్నారు కేవలం తమ మిత్రులను తెలిసిన వారిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఇద్దరు విద్యార్థులను కొత్తగా ప్రభుత్వ కళాశాలలో చేర్పించగలిగితే తప్పకుండా పూర్వ వైభవం సాధించగలమన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో శ్రద్ధగా చదువుకొని, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఒక్కొక్కరి లక్ష్యం ఒక్కో విధంగా ఉంటుందని, ఆ లక్ష్యాన్ని అనుగుణంగానే ఆయా రంగాల్లో నిష్ణాతులు అయ్యేవిధంగా ఇప్పటినుంచే శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చేరే విద్యార్థులకు నీట్, ఇంజనీరింగ్, ఐఐటీలో చేరేందుకు ప్రవేశ పరీక్షలో విజయం సాధించే విధంగా ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ అనే ఆన్లైన్ కోచింగ్ సంస్థలతో ఇంటర్మీడియట్ బోర్డ్ ఒప్పందం కుదుర్చుకున్నదని అన్నారు. ఈ నెలలోనే ప్రతి కళాశాలకు ఆన్లైన్ ద్వారా కనెక్ట్ చేసి, విద్యార్థులకు శిక్షణ ఇస్తారన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివి, ఇంజనీరింగ్ చదవాలి అనుకున్న విద్యార్థులకు సంబంధిత కాలేజీల్లో కనీస ఫీజు కూడా మినహాయింపు ఉంటుందన్నారు. పదవ తరగతి చదివిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రైవేటు కళాశాలల ప్రచార మోజులో పడి, మోసపోతుంటారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాల సరఫరా, క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే విధంగా క్రీడల్లోనూ ప్రోత్సాహం ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ విషయాలను గమనించి ప్రభుత్వ కళాశాలలో కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఎక్కువమంది ప్రభుత్వ కళాశాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించుకోవాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ప్రయోజకులుగా తయారు కావాలని అన్నారు. సిద్దిపేట డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత సంవత్సరం అడ్మిషన్ల కన్నా ఈ ఏడాది అడ్మిషన్ల సంఖ్య పెరిగినప్పటికీ, ఇంకా టార్గెట్ పూర్తి కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పీ లక్ష్మీనారాయణ, లెక్చరర్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్డు పరిశీలకులు కిషన్, డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్లు సన్మానించారు. ఇటీవలే వీరిద్దరూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ డీఐఈవోలుగా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా హైదరాబాదులో జరిగిన ఓ ప్రత్యేక సమావేశంలో వీరిద్దరిని సన్మానించిన విషయం తెలిసిందే.

# డ్రై డే ఫ్రైడే ,ఇందిరమ్మ ఇళ్లను పరిశీలన

**జెడ్పి సీఈఓ ఎల్లయ్య**

**కౌడిపల్లి సిద్దిపేట పవర్ ప్రతినిధి:** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జెడ్పి సీఈఓ ఎల్లయ్య అన్నారు .శుక్రవారం మండల పరిధిలోని ధర్మసాగర్ లో నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని జెడ్పి సీఈఓ ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు పరిసరాలలో చెత్తాచెదారం, నిలువ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్నా ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. అధికారుల సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు విడుతలవారీగా బిల్లును అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ,ఏపీఓ పుణ్యదాస్, పంచాయతీ కార్యదర్శి నరహరి, తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంపై జిల్లా అధికారులతో జూమ్ మీటింగ్ సమావేశం

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

సిద్దిపేట పవర్ సిద్దిపేట జూలై 11



సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం గూర్చి అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు, ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ లతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ మీటింగ్ లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈజూమ్సమావేశంలోజిల్లాకలెక్టర్మాట్లాడుతూ... తహసిల్దార్, ఎంపీడీవో కలిసి మండలంలో ఎక్కడ ఇసుక నిల్వలు వెరిఫై చేసుకుని ఇందిరమ్మ ఇళ్ల కు ఇసుక పంపిణీకి టోకెన్స్ జారీ చెయ్యాలని తెలిపారు. మోయతుమ్మెద వాగు, కూడవెల్లి వాగు మరియు వాటి ఉప కాలువలలో ఇసుక నిల్వలు ఉన్న మండలాల్లో ఎలాంటి సమస్య లేదని మిగతా దగ్గర మండలాల్లో సైతం వాగులలో ఇసుక తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లకు తెలిపారు. ఎంపీడీవో లు తహసీల్దార్ లకు ఇసుక కావాలని రిక్వెస్ట్ పెట్టుకోవాలి. ఇసుక స్లిప్ కు తప్పనిసరిగా ట్రాక్టర్ వద్ద ఉండాలని ఎక్కడైనా అక్రమంగా తరలిస్తే సీజ్ చెయ్యాలని ఆదేశించారు. లబ్ధిదారులకు మార్గదర్శకాల ప్రకారం ఇసుక స్లిప్పులు అందజేయాలని తహసిల్దార్ నీ ఆదేశించారు. మీ అధీనంలో ఇసుక నిలువలు ఉన్నయెడల నిరుపేద ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇవ్వాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో బేస్మెంట్ స్థాయిలో పూర్తి అయ్యాక పోటో క్యాప్చర్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని లబ్ధిదారులు గ్రామీణ బ్యాంకు లలో కాకుండా వాణిజ్య బ్యాంకు లలో అకౌంట్ ఉంటే పేమెంట్ లో సాంకేతిక సమస్యలు లేకుండా డబ్బులు అకౌంట్ లోకి వస్తాయని సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇళ్లు కు ఎలాంటి ఇసుక కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వనమహోత్సవం లక్ష్యాన్ని సైతం పక్కా ప్రణాళికతో పూర్తి చెయ్యాలని తెలిపారు.





# 5 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలి.

**ఫ్రీ ప్రైమరీ స్కూల్ విధానాన్ని అంగన్వాడీలోనే కొనసాగించాలి.**

దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 11 ప్రతినిధి

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని ఎంఈఓ ప్రభుదాస్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిఐటియు దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించాలని నిబంధన ఉన్నదనీ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన NEP నూతన విద్యా విధానం చట్టం ప్రకారం అంగన్వాడీ కేంద్రంలోనే కొనసాగించాలి కాని మండలంలోని కొన్ని గ్రామాలలో పట్టణంలో కొన్ని అంగన్వాడి సెంటర్ల పరిధిలోని పాఠశాలలకు ఫ్రీ ప్రైమరీ పాఠశాల విధానంలో భాగంగా మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి నుండి బలవంతంగా ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసుకునే విధానాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.ఈ మూడు సంవత్సరాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో బలవంతంగా నమోదు చేసుకోవడం వలన ఐసిడీఎస్ సేవలు మరియు అంగన్వాడీ కేంద్రాల సేవలు పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున మండల విద్యాధికారి ప్రభుదాస్ గారు వెంటనే జోక్యం చేసుకొని ఐదు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడి కేంద్రాలలోనే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనురాధ,దీనమ్మ,రాములమ్మ, సరస్వతి,రమ, సుమిత్ర,సుమతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కొమురవెల్లి మండల కేంద్రంలో అన్నదానం నిర్వహించిన బొంగు రాజేందర్ రెడ్డి**

**కొమురవెల్లి, జూలై 11 (సిద్దిపేట పవర్)** జనగామ MLA DR.పల్ల రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా BRS పార్టీ నాయకుడు మరియు BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొమురవెల్లి మండల కేంద్రంలో పోలీస్ బొమ్మ వద్ద కేక్ కట్ చేసి మరియు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది , ఈ కార్యక్రమానికి కొమురవెల్లి మండల ప్రజలు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ...ఈ కార్యక్రమం లో కొమురవెల్లి మండల BRS నాయకులు మరియు BRR ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు BRR ఫౌండషన్ చైర్మెన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవకై అంకితమైన పళ్ళ రాజేశ్వరెడ్డి గారి జన్మదిన సందర్భంగా అయన సూచన మేరకు ప్రజల కు అవసరం పడే కార్యక్రమాలు చేయాలనీ సూచించడం తో ఈరోజు ఈ అన్నదాన కార్యక్రమం ని నిర్వహించడం జరిగింది ...మల్లికార్జున స్వామి అశీసులతో పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్యం బాగుండాలని ..ప్రజా క్షేత్రం లో కి తొందరగా రావాలని కోరుకున్నారు ...

# మూడుసార్లు రైతు బంధు ఎగవేత.. స్థానిక ఎన్నికల కోసం జమ

**సిద్ధిపేట పవర్:**

కాంగ్రెస్ ప్రభుత్వం మూడుసార్లు రైతుబంధును ఎగవేసి స్థానిక ఎన్నికల తరుణంలో రైతుబంధు వేసిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల సమావేశం సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భూముల రేట్లు పెరుగగా , కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో రేట్లు పడిపోయాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు రూ. 4,000 పింఛన్, తులం బంగారం , 2 లక్షల రుణమాఫీ, మహిళలకు రూ. 2,500 తో పాటు మరికొన్ని హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయాయని, వచ్చే స్థానిక ఎలక్షన్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీకి చెందిన పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ గౌడ్, కార్యదర్శి శివకుమార్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 11 ప్రతినిధి**

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను దుబ్బాక పోలీసులు పట్టుకొని సీజ్ చేసిన ఘటన దుబ్బాక మండలం ఆకారం గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం ఆకారం గ్రామానికి చెందిన డప్పు రాజనర్సు, రెడ్డబోయిన కరుణాకర్, గడ్డం గంగారాములు, గరిగే అనిల్ నలుగురు వ్యక్తులు కొంతకాలంగా గ్రామ శివారులో ఉన్న కూడవెల్లి వాగు నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో నింపుకొని, సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం వీరంతా నాలుగు టాక్టర్లలో అక్రమంగా వాగులోని ఇసుకను నింపుకొని, ఆకారం గ్రామం వైపు తీసుకువస్తుండగా, దుబ్బాక పోలీసులు పట్టుకొని నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేశారు. అనంతరం ట్రాక్టర్లతో పాటు నలుగురు నిందితులను దుబ్బాక పోలీస్ స్టేషన్కు తరలించారు. నలుగురిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## టయోటా వారి గ్రామీణ మహోత్సవ కార్యక్రమం..

**సిద్దిపేట జూలై11**

సిద్ది పేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల గ్రామ శివారులో గల ఫార్చ్యూన్ టయోటా షోరూమ్ ఆధ్వర్యంలో జూలై 11, 12 తేదీలలో గ్రామీణ మహోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం సిద్ది పేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టయోటా షోరూం ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామీణ మహోత్సవంలో భాగంగా ఆకర్షనీయమైన ఫైనాన్స్ స్కీములు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కారు పైన 50 వేల నుండి ఒక లక్ష వరకు డిస్కౌంట్ ఉందని తెలిపారు. ఈ స్కీములను కస్టమర్లు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ ఇంచార్జ్ నరేష్, సర్వీస్ ఏఎస్ఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు




## గురువన్నపేట లో ఘనంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు


**సిద్దిపేట పవర్:**

కొమురవెల్లి: జనగామ నియోజకవర్గ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువన్నపేట గ్రామంలో జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకొని ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి పై తమ అభిమానం చాటుకున్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు మరోసారి నిరూపించారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్‌లో వసతులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**సిద్దిపేట పవర్**



సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా మేక సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల కిటికీలు ధ్వంసమై పాడైన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం ను అందించాలని డిమాండ్ చేశారు.

## బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో బలహీన వర్గాలకు సామాజిక న్యాయం

- కాంగ్రెస్ మండలం ఉపాధ్యక్షులు శివ ప్రసాద్
- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు క్యాబినెట్ ఆమోదం హర్షనీయం



సిద్ది పేట పవర్ నంగునూరు జులై 11 నంగునూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ బీసీల సామాజిక న్యాయానికి ఆది నుంచి పోరాడి 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు అయ్యేలా క్యాబినెట్లో బీసీ శాఖ మంత్రిగా ముఖ్యపాత్ర వహించిన బలహీన వర్గాల బలమైన నాయకుడిగా పొన్నం ప్రభాకర్ పేరు చరిత్రలో నిలుస్తుందనీ అన్నారు రాబోయే భవిష్యత్తులో బీసీ సామాజిక వర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం శుభపరిణామమని కొనియాడారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని ఆ మాట నిలబెట్టుకొని ఈరోజు చరిత్రలో ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందన్నారు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి గా బలహీన వర్గాల మంత్రిగా సామాజిక న్యాయ సూత్రాలను పాటిస్తూ పొన్నం ప్రభాకర్ బలహీన వర్గాల పోరాటాన్ని కోరికలను నెరవేర్చారనీ అన్నారు




## విద్యార్థి నీ పరామర్శించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూలై 11**

సిద్దిపేట పట్టణ పరిధిలోని కెసిఆర్ నగర్ లో గల మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలుర గురుకుల పాఠశాలలో 10 వ తరగతి చదువుకున్న విద్యార్థి ఈ. రిషత్ అనుకోని కారణాల వలన చెడు ద్రవాన్ని తీసుకోవడం ద్వారా కలిగిన ఆరోగ్య పరిస్థితి సమాచారం తెలియగానే వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆర్డిఓ సిద్దిపేట ను గురుకులానికి పంపించి ఆ విద్యార్థిని వెంటనే ఆసుపత్రి కి పంపించాలని ఆదేశించారు. దాంతో ఆ విద్యార్థి ని సిద్దిపేట పట్టణంలో గల లోహిత్ సాయి హాస్పిటల్ లో చేర్పించారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో లోహిత్ సాయి హాస్పిటల్లో వైద్యం తీసుకుంటున్న విద్యార్థి వద్దకు జిల్లా కలెక్టర్ వెళ్ళి పరామర్శించారు. ఎక్కువగా టెన్షన్ పడవద్దని స్ట్రాంగ్ మైండ్ సెట్ తో ఉండాలని విద్యార్థికి సూచించారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందిస్తామని ధైర్యంగా ఉండాలని విద్యార్థి తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థి ఆరోగ్య స్థితిగతులను డాక్టర్ ఏ. భాస్కర్ నీ అడిగి 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచి ప్రతి గంటకి మానిటరింగ్ చేయాలని డాక్టర్ ని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏసిపి రవీందర్ రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.






## కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ జుర్రు రాజు కు ఘన సన్మానం..

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

శ్రీ కొండపోచమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ గా ధర్మారం గ్రామానికి చెందిన జుర్రు రాజును శుక్రవారం ధర్మారం గ్రామా ముద్దుబిడ్డ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు అన్నెపు దాసు ముదిరాజ్ ఆధ్వర్యంలో ధర్మారం గ్రామ యువకులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా అన్నెపు దాసు ముదిరాజ్ మాట్లాడుతూ నా తోటి ఆత్మీయ మిత్రులు జుర్రు రాజు కు కొండపోచమ్మ ఆలయం డైరెక్టర్ గా రావడం అభినందనీయమన్నారు. జీవితంలో ఇంకా ఉన్నంత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాట్లు చెప్పారు. దేవాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ధర్మారం గ్రామ యువకులు ఆంజనేయులు, రతన్, పరమేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇంటి కల నెరవేరుతోందని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

**సిద్దిపేట పవర్ నంగునూరు జులై 11**

నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల హౌసింగ్ ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టి పేదింటి కల నెరవేరబోతుందని ఇంద్రమ్మ రాజ్యంలో పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ఈ గ్రామంలో ఎనిమిది మంది లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాల కోసం భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప పంచాయతీ సెక్రెటరీ హర్షద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందబోయిన తిరుపతి యాదవ్ లబ్ధిదారులు గ్రామస్తులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## రాయపోలు ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ శ్రేణులు

**సిద్దిపేట పవర్**

రాయపోల్ మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మానసను శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రాయపోలు మండల శాంతి భద్రతలకు కోసం ప్రజల అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా ఉండాలని, ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం అన్ని పార్టీల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు రంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజుగౌడ్, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి, నవీన్ గౌడ్, మురళీ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు స్వామి, మాజీ వార్డ్ మెంబర్ రాజు గౌడ్, ప్రకాష్, స్వామి, అక్బర్, రాజు, కనకయ్య, సంతోష్, బ్యాగారి స్వామి, ఇసాక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

